
మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం ఇస్తున్న నిమ్స్ వైద్యులు

వైద్యుల రక్షణకు చర్యలు తీసుకోవాలి

సనత్‌నగర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైద్యుల రక్షణ కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహను నిమ్స్ వైద్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం వైద్యం, పోలీస్ విభాగాలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటాయని, వైద్యుల రక్షణ కోసం ప్రభుత్వం తగిన విధివిధానాలను రూపొందించాలని వైద్యులు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన మంత్రి త్వరలోనే కార్యాచరణను ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు వైద్యులు తెలిపారు.


వాటర్ ఏటీఎంను ప్రారంభిస్తున్న నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తదితరులు

నిమ్స్‌లో వాటర్ ఏటీఎం ప్రారంభం

సనత్‌నగర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రి ఆవరణలో రోగులు, సహాయకులకు తాగునీరు అందించేందుకు రెండో వాటర్ ఏటీఎంను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప శుక్రవారం ప్రారంభించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందించిన వాటర్ ఏటీఎంను సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా, నిమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జీరో వేస్టేజ్ టెక్నాలజీతో నీటిని శుద్ధి చేసి అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా బీరప్ప పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చరణ్, డాక్టర్ సల్మాన్, పీఆర్‌ఓ సత్య గౌడ్, సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా ప్రతినిధి శంకర్ లాల్ బత్రా, మల్లికార్జున్, శ్రీకాంత్, జితేందర్, భాస్కర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు


కుంగిన నాలాను పరిశీలిస్తున్న దీపక్‌రెడ్డి, తదితరులు

కుంగిన నాలా పరిశీలన

యూసుఫ్‌గూడ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు లక్ష్మీనర్సింహనగర్‌లో ప్రధాన నాలా ఓ చోట కుంగింది. దీంతో వరదనీరు, మురుగునీరు పోయేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు మరమ్మతు పనులు ప్రారంభించారు. బీజేపీ జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి లంకాల దీపక్‌రెడ్డి, నాయకులు ప్రేమ్ కుమార్, కుంబాల గంగరాజు, చంద్రమోహన్, ప్రశాంత్, వెంకటేష్, చిన్నశ్రీను, లక్ష్మణ్, సాయి, జ్ఞానేశ్వర్, సతీష్ తదితరులు శుక్రవారం నాలాను పరిశీలించారు.


జెమ్స్ అండ్ డైమండ్స్ షోరూమ్‌లో మోడల్స్

ఆకట్టుకున్న డైమండ్ ఆభరణాల ఫ్యాషన్ షో

బంజారాహిల్స్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): డైమండ్ ఆభరణాలు ధరించిన మోడల్స్ ర్యాంప్ వాక్ చేస్తుంటే చూపరులకు చూడముచ్చటగా ఉంది. శుక్రవారం జూబ్లీహిల్స్ రోడ్డునం:36లోని జెమ్స్ అండ్ డైమండ్స్ షోరూమ్‌లో నిర్వహించిన డైమండ్ ఆభరణాల ఫ్యాషన్ షో ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా షోరూమ్ అధినేత పాండురంగారావు మాట్లాడుతూ తమ సంస్థకు ముప్పై సంవత్సరాల అనుభవం ఉందన్నారు. సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేలా రూ.2.5 వేల నుంచి డైమండ్స్ ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఆభరణాలు, వజ్రాభరణాలు కొనుగోలు చేసే ముందు తమ షోరూమ్‌లో ధరలు సరిచూసుకోవాలని సూచించారు.


ప్రయాణికుల దృష్టి మళ్లించి చోరీలు

- ముఠా అరెస్టు.. రూ. 8.82 లక్షల సొత్తు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న నగలు, నగదు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల దృష్టి మళ్లించి చోరీలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్, బేగంపేట పోలీసులు కలిసి అరెస్ట్ చేశారు. ముఠాలో ప్రధాన సూత్రధారి ఢిల్లీకి చెందిన ఇర్ఫాన్(49) బోరబండకు చెందిన మహ్మద్ ఫిరోజ్(38), ఉత్తరప్రదేశ్‌కు చెందిన షాకీర్(30), భార్య రూబీ (23)తో కలిసి ముఠాను తయారు చేశాడు. వీరు రద్దీగా ఉండే బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్‌ల వద్ద కాపుకాసి, దృష్టి మళ్లించి ప్రయాణికుల బ్యాగ్‌ల నుంచి నగలు, నగదు తస్కరిస్తున్నారు. ముందుగా చోరీ చేయాలని భావించిన వారిని గుర్తించేవారు. మహ్మద్ ఫిరోజ్ ఆటోతో ఎదురుచూస్తుండేవాడు. ఆటోలో షాకీర్, రూబీ ప్రయాణికుల్లా కూర్చునేవారు. టార్గెట్ చేసిన ప్రయాణికుడు ఎక్కడికి వెళ్తున్నాడో ఇర్ఫాన్ తెలుసుకునేవాడు. షేర్ ఆటో పేరుతో ఫిరోజ్ ఆటో ఎక్కించేవాడు. ఆటోలో ఇరుకుగా ఉందని, బ్యాగ్‌లు సూట్‌కేసులు వెనక పెట్టించేవారు. ప్రయాణికుడి దృష్టి మళ్లించి బ్యాగ్‌లు, సూట్‌కేసుల్లో ఉన్న విలువైన వస్తువులు, నగలు కాజేశారు. అనంతరం ఆటో ఆగిపోయిందని చెప్పి ఫిరోజ్ అందరినీ రోడ్డుపై వదిలేసేవాడు. ఇలా పలువురు ప్రయాణికులను ఈ ముఠా దోచుకుంది. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 8.82 లక్షల విలువైన బంగారు, వెండి నగలు, ఆటో, మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

గృహిణి అదృశ్యం


స్వేటి

ఖైరతాబాద్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గృహిణి కనిపించకుండా పోయింది. ఏఎస్‌ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమబెంగాల్‌కు చెందిన సుభాంకా ఘోష్‌కు 8నెలల క్రితం అక్కడి స్వేటి(19) ఘోష్‌తో వివాహం అయింది. ఇద్దరూ జీవనోపాధి కోసం నగరానికి వచ్చి చింతలబస్తీలో ఉంటున్నారు. టోలిచౌకిలోని ఓ మిఠాయి దుకాణంలో పనిచేస్తున్న సుభాంకా ఘోష్ శుక్రవారం ఉదయం 7 గంటలకే పనికి వెళ్లాడు. ఈ సమయంలో స్వేటి ఇంటి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలిసిన సుభాంకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆరు నెలలుగా

రోడ్డుపైనే ఎలక్ట్రిక్ ట్రై సైకిల్

- శిథిలావస్థకు చేరుతున్నా పట్టించుకోని అధికారులు


బల్కంపేట బస్తీలో రోడ్డుపై ఎలక్ట్రిక్ ట్రై సైకిల్

అమీర్‌పేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులంటే బీజేపీ నాయకులకు చిన్నచూపు అంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ ఏడీఐపీ పథకంలో భాగంగా దివ్యాంగ్‌జన్(దివ్యాంగుల కోసం) ఎలక్ట్రిక్ ట్రై సైకిల్‌ను మంజూరు చేసింది. దీనిని ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు ముందు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అమీర్‌పేట డివిజన్ బల్కంపేట బస్తీలో పంపిణీ చేయాల్సి ఉండగా పట్టించుకోలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ రోడ్డుపైనే ఉంటుంది. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ శిథిలాస్థకు చేరుతుంది. ఇప్పటికైనా కిషన్‌రెడ్డి, అధికారులు చొరవ తీసుకుని లబ్ధిదారుడికి ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.

చలో హైదరాబాద్ మహనీయుల జాతర

- రేపు రవీంద్రభారతిలో..


మహనీయుల జాతర కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, దొంతు ఆనందం, రమేష్, తదితరులు

పంజాగుట్ట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): బీపీ మండల్ జయంతిని పురస్కరించుకుని సామాజిక న్యాయ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 25న చలో హైదరాబాద్ మహనీయుల జాతర(ఆట-మాట-పాట బహుజన సాంస్కృతికోద్యమం)-మనువాదానికి పాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బీపీ మండల్ మనుమడు ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సూరజ్ మండల్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి, వివిధ సంఘాల నాయకులు దొంతు ఆనందం, ఇంద్రవెల్లి రమేష్, కుమార్ రజక, నిమ్మల వీరన్నతో కలిసి మహనీయుల జాతర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు సూచించిన బాటలో నడవాలని, వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాలకులు, రాజకీయ పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గానే వాడుకుంటున్నారని ఆరోపించారు. స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా కుట్రలు పన్నుతున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన భాషను మార్చుకోవాలని సూచించారు. దేశంలో మనుషుల వాదం లేదు మనువాదం ఉందని అన్నారు. మనువాదానికి పాతర వేద్దామని పిలుపునిచ్చారు. బావితరాలకు మహనీయుల చరిత్రను తెలియజెప్పాలన్నారు. బహుజనవాదాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు ప్రకాష్, కవి, గాయకుడు యాకన్న, కొమురయ్య, అనుదీప్, రఘు, జవ్వాజి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జేఎన్ ఫైన్ ఆర్ట్స్ ఆడిటోరియంలో ఓబీసీ అడ్వకేట్స్ కన్వెన్షన్


ఓబీసీ అడ్వకేట్స్ కన్వెన్షన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐఎల్పీఏ ప్రతినిధులు

పంజాగుట్ట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): న్యాయవ్యవస్థతో పాటు అన్ని రంగాల్లో ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఐఎల్పీఏ) రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం దేవరాజుగౌడ్ అన్నారు. న్యాయవ్యవస్థలో ఓబీసీల సమస్యలపై చర్చించేందుకు ఈనెల 25న బీపీ మండల్ జయంతి సందర్భంగా మాసబ్ ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ ఆడిటోరియంలో ఓబీసీ అడ్వకేట్స్ కన్వెన్షన్‌ను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కన్వెన్షన్ కార్యనిర్వాహక కమిటీ కన్వీనర్ బి.శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.జె.శాంసన్, సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్, టి.లక్ష్మీదేవి తదితరులతో కలిసి ఓబీసీ అడ్వకేట్స్ కన్వెన్షన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు ఎలా ఉందో ఓబీసీల పరిస్థితి ఇప్పుడు అలానే ఉందన్నారు. కన్వెన్షన్‌కు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా, మాజీ అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జీవన్, వివిధ ప్రాంతాలకు చెందిన న్యాయవాదులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు భిక్షమయ్య, ఆంజనేయులు, హేమలత, జి.కేరిత్ కుమారి, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతాన్ని అర్థం చేసుకోవాలి : విశ్రాంత డీజీపీ


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విశ్రాంత డీజీపీ అరవిందరావు, స్వామి స్థిత ప్రజ్ఞానందసరస్వతి

బంజారాహిల్స్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సంస్కృతం చదవడమే కాదు.. దాని భావం అర్థం చేసుకోవడం కూడా ముఖ్యమేనని విశ్రాంత డీజీపీ అరవిందరావు అన్నారు. స్వామి తత్త్వవిదానంద సరస్వతి శిష్యులైన స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి మారుతున్న కాలంతో పాటు సంస్కృత ప్రచారం కూడా మారాలనే ఉద్దేశంతో ఆన్‌లైన్‌లో సంస్కృత భాషా శిక్షణ నిర్వహించేందుకు ఏకదంతా: ప్రాజెక్టును రూపొందించారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో అరవిందరావు లాంఛనంగా ప్రాజెక్టును ప్రారంభించారు. అనంతరం స్థితప్రజ్ఞానందస్వామితో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరవిందరావు మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మాన్ని నిలబెట్టగలిగేది కేవలం సంస్కృతం మాత్రమేనన్నారు. సంస్కృతంలో మంత్రాలు చదవడమే కాకుండా దాని తాత్పర్యాన్ని అందరికీ తెలిసేలా బ్రాహ్మణులు కృషి చేస్తే సనాతన ధర్మం గురించి ప్రతి ఒక్కరికీ అర్థమవుతుందన్నారు. స్వామి స్థితప్రజ్ఞానందస్వామి మాట్లాడుతూ సంస్కృత భాష కేవలం సంభాషణ నిమిత్తమే కాకుండా రుషులు, మునులు రాసిన అనేక గ్రంథాల్లో ఉన్న అద్భుత ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అవగాహన చేసుకోవడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లో వర్ణమాల నుంచి సంభాషణ వరకు అనేక వేదికల్లో సంస్కృత తరగతులు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంఎస్ రామారావు ట్రస్టు చైర్మన్ స్వామి శ్రీనివాస్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, భగవద్గీత శిక్షకురాలు ఆచార్య సి.హెచ్.సద్గుణ, సినీ దర్శకుడు ఎం.వి.సతీష్ కుమార్, దయానంద, కృపానంద తదితరులు పాల్గొన్నారు.

స్పేస్ రంగంలో ఉజ్వల భవిష్యత్

జేఎన్‌టీయూ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): స్పేస్ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతకు ఇదొక మంచి సమయమని ఎన్ఆర్ఎస్‌సీ మాజీ డైరెక్టర్ డా.వైవీఎన్ కృష్ణమూర్తి అన్నారు. కూకట్‌పల్లి జేఎన్‌టీయూలో సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఫస్ట్ నేషనల్ స్పేస్ డే సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటెక్, ఎంటెక్ విద్యార్థులతో పాటు పరిశోధకులు స్పేస్ రంగంలో ఉద్యోగాలతో వ్యాపార కోణంలో ఆలోచించే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎన్ఆర్ఎస్‌సీ గ్రూప్ హెడ్ డా. ఐసీ దాస్, గరుడాలటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డా.వీవీఎస్ కిరణ్ స్పేస్ రంగంలో జరుగుతున్న పరిశోధనలు, అవకాశాల గురించి విపులంగా వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ డా.టి.విజయలక్ష్మి, డా.వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఎర్రగడ్డ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్, డాన్ బాస్కో హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం ఫిలింనగర్ క్లబ్ హౌస్‌లో నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యుడు ఆనంద్ రాజ్ తెలిపారు. గోల్డెన్‌జూబ్లీ వేడుకల నిర్వహణలో భాగంగా 1974లో ఒకటో తరగతి బ్యాచ్ విద్యార్థులతో ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.


గణేశ్ మండపాల నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనాథ్‌రెడ్డి

గణేశ్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

- ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

అమీర్‌పేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ నిబంధనలు పాటించాలని ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి సూచించారు. ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన 90 మంది గణేశ్ మండపాల నిర్వాహకులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాలు ఏర్పాటు చేసే వారు పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ శాఖ అనుమతి తప్పక ఉండాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం కాపలదారులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మైక్‌లకు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకే అనుమతి ఉంటుందని తెలిపారు.

మర్డర్ అంటూ సోషల్ మీడియాలో వైరల్

- విచారణ చేసిన పోలీసులు
- మద్యం బాటిల్ పగిలి వ్యక్తికి రక్తస్రావమైందని నిర్ధారణ


రక్తపు మడుగు


కాలికి గాయంతో వర్షిత్

యూసుఫ్‌గూడ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): తెల్లవారుజామున స్థానికులకు రక్తంతో తడిసిన వస్త్రం, చెప్పులు కనిపించాయి. దీంతో ఇక్కడ హత్య జరిగిందంటూ 100కు డయల్ చేశారు. సమాచారం అందుకున్న మధురానగర్ పోలీసులు విచారణ చేపట్టారు. ఇంతలో ఈ విషయం సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. మధురానగర్‌లో మర్డర్.. మృతుడు కనిపించడంలేదని కథనాలు వినిపించాయి. పంజాగుట్ట ఏసీపీ మోహన్‌కుమార్, మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. రెహ్మత్‌నగర్‌కు చెందిన వర్షిత్ అలియాస్ సోను(22) మద్యం మత్తులో గురువారం అర్ధరాత్రి 1.30 నుంచి 2గంటల మధ్యలో క్వార్టర్ బాటిల్‌ను తన కుడికాలుతో తన్నాడు. దీంతో ఆ బాటిల్ పగిలి అతడి కాలు రక్తనాళం కోసుకుపోయింది. విపరీతంగా రక్తస్రావమైంది. ఇది గమనించిన అతడి మిత్రులు ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వర్షిత్ తల్లి వచ్చి మెరుగైన చికిత్స కోసం అమీర్‌పేటలోని వెల్‌నెస్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సోను ఇంట్లో సురక్షితంగా ఉన్నాడు. పూర్తి వివరాలు తెలియకుండా మర్డర్ అంటూ ప్రచారం చేయడం సరికాదని, సోషల్ మీడియా ఇలాంటి విషయాల్లో సంయమనం పాటించాలని పోలీసులు సూచించారు.


భారత సేవాశ్రమ సంఘం వారు రాజ్‌భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, చీరలు అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

మానవ హక్కుల కమిషన్ వైస్ చైర్మన్‌గా మల్లారెడ్డి


నియామకపత్రం అందుకుంటున్న మల్లారెడ్డి

బంజారాహిల్స్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా పైలా మల్లారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సౌత్ ఇండియా మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ కుర్రా సూర్యనారాయణ శుక్రవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మానవ హక్కుల కోసం శక్తి వంచన లేకుండా పోరాడతానని తెలిపారు.

గంగపుత్ర సంఘం భవనంలో వరలక్ష్మీవ్రతం

పంజాగుట్ట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం సందర్భంగా తుమ్మలబస్తీ గంగపుత్ర సంఘం భవనంలో ఖైరతాబాద్ గంగపుత్ర మహిళా సంఘం, మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో వరలక్ష్మీవ్రతం చేశారు. స్థానికులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి ఖైరతాబాద్ మహిళా మత్స్య సహకార సంఘం అధ్యక్షురాలు ఎం.సునీత, ఖైరతాబాద్ గంగపుత్ర మహిళా సంఘం అధ్యక్షురాలు ఎం.చంద్రకళ, ఆయా సంఘాల ప్రతినిధులు తులసి, ఎం.లావణ్య, స్వరూప పాల్గొన్నారు.


సుదర్శన హోమంలో కార్పొరేటర్ విజయారెడ్డి, అర్చకులు

బండ నారసింహస్వామి 278వ వార్షికోత్సవం

ఖైరతాబాద్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లో స్వయంభువుగా వెలసిన శ్రీ బండ నారసింహస్వామి 278వ వార్షిక మహోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ చేసి సుదర్శన హోమం నిర్వహించారు. ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, భక్తులు హోమంలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు 11కేవీ కమలాపురికాలనీ ఫీడర్ పరిధి, ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు 11కేవీ అయ్యన్న ప్రైడ్ ఫీడర్ పరిధి, ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు 11కేవీ యూకో బ్యాంక్ ఫీడర్ పరిధి, ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11కేవీ ఓమెగా ఆస్పత్రి ఫీడర్ పరిధి, ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 11 కేవీ రామానాయుడు స్టూడియో పరిధి, మధ్యాహ్నం 12 నుంచి 12.30 గంటల వరకు 11కేవీ టీవీభవన్ ఫీడర్ పరిధి, మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 1.30 గంటల వరకు 11కేవీ సీఆర్పీఎఫ్ ఫీడర్ పరిధి, మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు 11కేవీ యూసుఫ్‌గూడ స్టేట్ హోమ్ ఫీడర్ పరిధి, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు 11కేవీ శాలివాహననగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

సైఫాబాద్ ఏడీఈ పరిధిలో..

సైఫాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ ప్రేమానంద్ పాయ్ తెలిపారు. ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు 11కేవీ హిమాయత్‌నగర్ బ్రాండ్ ఫ్యాక్టరీ ఫీడర్ పరిధి, ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 11కేవీ ఎర్రమంజిల్‌కాలనీ ఫీడర్ పరిధి, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు 11కేవీ హుస్సేన్‌సాగర్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలో..

గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ బానోతు చరణ్‌సింగ్ తెలిపారు. ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు 11కేవీ కార్మికనగర్, బంజారానగర్, శ్యామలకుంటపార్కు, బేగంపేట షాపర్స్ స్టాప్, నవభారత్ చాంబర్స్ ఫీడర్ల పరిధి, ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు 11కేవీ బేగంపేట కామత్ లింగాపూర్ ఫీడర్ పరిధి, ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 11కేవీ ఫతేనగర్, మెజెస్టిక్ మాన్షన్, మెథడిస్ట్‌కాలనీ ఫీడర్ల పరిధి, ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అమీర్‌పేట ప్లే గ్రౌండ్ ఫీడర్ల పరిధి, మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు 11కేవీ సారథినగర్, హుడా, చిరాణ్ ఫోర్ట్ ఫీడర్ల పరిధి, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు 11కేవీ కళ్యాణ్‌నగర్ పార్కు, సెలబ్రిటీ క్లబ్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

పొదుపు సంఘాల మహిళలకు శిక్షణ

గచ్చిబౌలి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో పొదుపు సంఘాల మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపడుతోందని ప్రాజెక్టు అధికారి మల్లేశ్వరి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి గల మహిళలు చిరు వ్యాపారాలు పెట్టుకునేలా శిక్షణ ఇవ్వడంతో పాటు అవసరమైన సామగ్రిని ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు, కుట్టు కేంద్రాలు, మహిళా బజార్, స్ట్రీట్‌వెండర్స్, కోల్డ్ స్టోరేజ్‌లు, యువశక్తి, యువసేవకి, లేబర్ అడ్డా, ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, ఫ్యాన్సీ స్టోరేజ్, బేకరీలు, డెయిరీ ప్రొడక్ట్స్ ఔట్‌లెట్‌లు, తదితర రంగాల్లో ఆసక్తి గల వారికి శిక్షణ ఇచ్చి దుకాణ సదుపాయాలు కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. వివరాలకు శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారిని సంప్రదించాలని సూచించారు.



'గాంధీ'లో సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లు

వైద్యులకు ఎస్‌పీఎఫ్ రక్షణ కల్పించాలి

● 'గాంధీ'లో పదిరోజులుగా కొనసాగుతున్న జూడాల సమ్మె

అడ్డగుట్ట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్) రక్షణ కల్పించాలని గాంధీ యూనిట్ జూనియర్ వైద్యుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం పది రోజుల నుంచి గాంధీ ఆస్పత్రిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, అత్యవసర విభాగంలో రోగులకు భయపడుతూ వైద్యం చేయాల్సి వస్తోందని మహిళా వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

సమ్మె వల్ల రోగులకు ఇబ్బంది కలగడం లేదు

కోల్‌కతాలో వైద్యురాలి హత్యా ఘటనపై దేశంలో వైద్యులు రోడ్లపైకి వచ్చి న్యాయం కోసం పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు రక్షణ కల్పించాలి. ఎస్‌పీఎఫ్ జీవో వచ్చినా అమలు చేయడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులపై జరుగుతున్న దాడులకు స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో వైద్యులకు రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంలేదు. దీనిపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మాట్లాడటం లేదు. సమ్మె వల్ల రోగులకు ఇబ్బంది కలగడంలేదు. తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి.

- డాక్టర్ విజయ్‌కుమార్





సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

1 నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు

బౌద్ధనగర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తలపెట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మహాకాళి జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. శుక్రవారం నామాలగుండు బీఎస్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉన్న బీజేపీ సభ్యత్వ నమోదును ఈసారి మరింత రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలందరూ పాల్గొని పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించాలని కోరారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి జంటనగరాల్లో నెంబర్‌వన్ స్థానంలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని నిలబెట్టాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారిని బీజేపీ సభ్యులుగా చేర్చుకోవాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కన్వీనర్‌గా నియమితులైన కనకట్ల హరిని నాయకులందరూ సత్కరించారు. సికింద్రాబాద్ కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, నాయకులు వేణుయాదవ్, వెంకటేశ్‌గౌడ్, శారదామల్లేష్, పోచయ్య, దిలీప్, ఆకారం రమేష్, డివిజన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, హన్మంతు, రాముచర్మ, శ్రీధర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



సత్యనారాయణను సత్కరిస్తున్న ఉద్యోగులు

ఆత్మీయ వీడ్కోలు

చిలకలగూడ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్, రైల్ నిలయం, అకౌంట్స్ విభాగంలో సీనియర్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.సత్యనారాయణకు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈయన 1983లో రైల్వేలో జాయిన్ అయి వివిధ హోదాల్లో లేఖా భవన్, లాలాగూడ వర్క్‌షాపు, గుంటూర్‌లలో పనిచేసి, విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభకిగాను రైల్వే బోర్డు అవార్డు, మూడుసార్లు జనరల్ మేనేజర్ అవార్డుతో పాటు అనేక అవార్డులు అందుకున్నాడు. నెలాఖరుకి పదవీ విరమణ చేయనున్న సత్యనారాయణని తోటి ఉద్యోగులు శాలువ, జ్ఞాపిక అందజేసి, ఘనంగా సత్కరించి పాత అనుభవాలు, జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.

'గాంధీ'లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అడ్డగుట్ట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో లభ్యమైన గుర్తుతెలియని మృతదేహాన్ని మార్చురీకి తరలించిన ఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీ ఆస్పత్రి ఆవరణలో గుర్తుతెలియని 45 ఏళ్ల వ్యక్తి చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న చిలకలగూడ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో..

ఇద్దరు బాలుర అదృశ్యం

తిరుమలగిరి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో కాకినాడ జిల్లా నుంచి ఉపాధి కోసం వచ్చిన కుటుంబం నివసిస్తుంది. కుమారుడిని స్కూల్‌కి వెళ్ళమని తల్లి మందలించడంతో బాలుడు (13) ఇల్లు వదిలి పారిపోయాడు. తన కుమారుడు కనిపించడంలేదని బాలుడి తల్లి విజయ తిరుమలగిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మూడు గంటల వ్యవధిలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో బాలుడి ఆచూకీ కనుగొని బాలుని తల్లివద్దకు చేర్చారు.



బాలుడిని తల్లి వద్దకు చేర్చిన పోలీసులు

బాలానగర్‌లో...

బాలానగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న బాలుడు తన తల్లి లక్ష్మి ఆరోగ్యం బాగోలేదని ఇంట్లో పడుకోవడంతో బాలుడు ఇంటి బయట ఆడుకుంటూ వీధి చివర బస్సు ఎక్కి తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో దిగి ఏడుస్తూ కనిపించడంతో, తిరుమలగిరి పోలీస్ పెట్రోల్ వాహనం వారు బాలుని స్టేషన్‌కి తీసుకువచ్చి, ఆధారాలు సేకరించి చైల్డ్ హెల్ప్‌లైన్‌కి తెలియజేయడంతో బాలుడు బాలనగర్‌లో ఉంటున్నట్టు తెలిసింది. పోలీసులు బాలుడిని తల్లికి అప్పగించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులకు జరిమానా

తిరుమలగిరి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ మధుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల చెకింగ్‌లో 11మందికి నాంపల్లిలోని అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం జరిమానా విధించిందని ఇన్‌స్పెక్టర్ మధుబాబు తెలిపారు. కొందరికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం

● ఎమ్మెల్యే శ్రీగణేష్

మారేడుపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లిలోని మునగ రామ్మోహన్‌రావు ప్రభుత్వ బాలికల కళాశాలలో ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ.... డ్రగ్స్‌ని నిర్మూలిద్దాం.. సమాజాన్ని మేలుకొలుపుదాం అని అన్నారు. మీ చుట్టుపక్కల ఎవరైనా మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు మీకు తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్ చాలా అవసరమని అన్నారు.

విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకోగా విద్యార్థులు యూనిఫామ్స్ కావాలని శ్రీగణేష్‌ను కోరారు. వెంటనే శ్రీగణేష్ స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో విద్యార్థులకు యూనిఫాంలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సినీనటుడు కోటేశ్వరరావు, ప్రజా నాట్యమండలి సభ్యులు మారన్న, సునీత, కల్యాణ్, వసీం, కళాశాల ఉపాధ్యాయులు ముజాహిద్‌అలీ, తిరుపతయ్య, శంకర్‌రెడ్డి, వినయ్, అశోక్, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

యాదవ సంఘం భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి నిధులు కేటాయిస్తా

సికింద్రాబాద్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లిలోని యాదవ సంఘ భవనం అదనపు అంతస్తు నిర్మాణానికి సహకరిస్తానని సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ అన్నారు. శుక్రవారం యాదవ సంఘ భవనాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి నిధులు కేటాయించాలని, బోర్‌వెల్ నిర్మించాలని కోరారు. శ్రీగణేష్ సానుకూలంగా స్పందించారు. భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని, బోర్‌వెల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్, యాదవ సంఘం నాయకులు ముఖేష్‌యాదవ్, అరుణ్‌యాదవ్, వెంకటేష్, ఓంప్రకాష్‌యాదవ్ పాల్గొన్నారు.



ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న బోయిగూడ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది



శాస్త్రినగర్‌లో దోమలపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు, నర్సులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది



జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

● ఎస్‌పీహెచ్‌ఓ సక్కుబాయి

పద్మారావునగర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సామాన్య ప్రజానీకం సైతం మలేరియా, డెంగీ పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని సీతాఫల్‌మండి క్లస్టర్ సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సక్కుబాయి తెలిపారు. నగరంలో అనేకచోట్ల డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలకు వ్యాధుల పట్ల సరైన అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి బోయగూడలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రజా అవగాహన ర్యాలీని డాక్టర్ సక్కుబాయి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.... ప్రజలు మలేరియా, డెంగీ, ఫైలేరియా, చికెన్‌గున్యా, మెదడువాపు వంటి వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటుగా వ్యాధుల నివారణ కోసం జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఎల్లపుడు ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, దోమలను నివారించటానికి ప్రజలు తమ వంతు పాత్రను బాధ్యతగా నిర్వహించాలని, ఏదైనా అనారోగ్యం కలిగిన సందర్భంలో సమీపంలోని వైద్య కేంద్రంలో సంప్రదించి, సరైన చికిత్సను పొందాలని ప్రజలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాలలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మలేరియా సూపర్‌వైజర్ ప్రవీణ్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త : డా.వీరు

అడ్డగుట్ట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వీరు సూచించారు. శుక్రవారం రోజున ఫ్రైడే - డ్రైడే కార్యక్రమంలో భాగంగా అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం సిబ్బంది నర్సులు, ఆశా వర్కర్లు జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ విభాగం ప్రతినిధి శ్రీనివాస్, నాగభూషణం, రాజు కలిసి శాస్త్రినగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరు మాట్లాడుతూ మీ ఇంటి పరిశుభ్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంట్లో నీళ్ల నిల్వ ఉంచకుండా ఎక్కడపడితే అక్కడ చెత్త నిల్వ ఉంచకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదేవిధంగా ఇంటింటికీ ఎంటమాలజీ విభాగం సిబ్బంది వచ్చి సర్వే చేస్తారని, మీకు ఏదైనా ఇబ్బందులు ఉంటే సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

డెంగ్యూ, మలేరియా నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోండి : కాంపెల్లి శ్రీనివాస్

డెంగ్యూ, మలేరియా నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్ శుక్రవారం సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ అధికారి దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ జోన్ పరిధిలో ఉన్న మురికివాడలు ఎక్కువగా ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. డెంగ్యూ, మలేరియా ప్రాణాంతక వ్యాధుల నివారణపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. అధికారిని కలిసినవారిలో సీపీఐ నాయకులు బాబు, గౌరి నాగరాజు, శ్రీహరి, రవికాంత్ ఉన్నారు.



స్వామీజీతో ఆలయ ఈఓ, భక్తులు

ప్రపంచ దేశాలకు ఆధ్యాత్మిక సంపదను అందిస్తున్న దేశం భారత్

● బాల బ్రహ్మానంద సరస్వతి

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దేశాలకు ఆధ్యాత్మిక సంపదను అందిస్తున్న దేశం మన భారతదేశమని శ్రీకాళహస్తికి చెందిన హిందూ ధార్మిక సేవాసమితి, నైమిశారణ్య వ్యవస్థాపక పీఠాధిపతులు బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. శుక్రవారం ఆయన సికింద్రాబాద్ ఎస్పీ రోడ్డులోని శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో శ్రీహనుమాన్ లీలావిలాసం ప్రవచనాన్ని వినిపించారు. ప్రవచనాల్లో భాగంగా స్వామీజీ చెప్పిన హనుమాన్ లీలలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆధ్యాత్మిక సంపదకు మూలధారాలు దేవాలయాలు, మన గ్రంథాలు కాబట్టి దేవాలయాలను, గ్రంథాలను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని, అలాగే ఆ గ్రంథాల ఔన్నత్యాన్ని ప్రజలకు చాటి చెప్పాల్సిన బాధ్యత ప్రవచనకారులపై, స్వామీజీలపై ఉందన్నారు. ఆ బాధ్యతను గుర్తెరిగి తెలంగాణ రాష్ట్రంలో 100 దేవాలయాల్లో ఈ ప్రవచన కార్యక్రమాన్ని చేపట్టినట్లు, దీనికి తెలంగాణ దేవాదాయ శాఖ కూడా సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసశర్మ, ఆలయ ధర్మకర్తలమండలి మాజీ చైర్మన్ వంకమామిడి ప్రవీణ్ స్వామీజీని ఘనంగా సత్కరించారు.



బస్తీబాట కార్యక్రమంలో పాల్గొన్న జె.రామకృష్ణ

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత మాదే : జె.రామకృష్ణ

మారేడుపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్‌లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమదేనని, అందుకు మేము అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ అన్నారు. శుక్రవారం బస్తీబాట ద్వారా కంటోన్మెంట్‌లోని వార్డు 5, దుర్గయ్య గార్డెన్‌లో పర్యటించారు. స్థానికులను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ కొనసాగుతున్న వాటర్ పైప్‌లైన్ నిర్మాణాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కంటోన్మెంట్ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని, ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాల ద్వారా కంటోన్మెంట్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డ్ 5 బీజేపీ అధ్యక్షులు విజయ్, సోమశేఖర్, మహేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

గణేశ్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

● ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

అమీర్‌పేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ నిబంధనలు పాటించాలని ఎస్‌ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి సూచించారు. ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన 90 మంది గణేశ్ మండపాల నిర్వాహకులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాలు ఏర్పాటు చేసేవారు పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ శాఖ అనుమతి తప్పక ఉండాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం కాపలదారులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మైక్‌లకు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకే అనుమతి ఉంటుందని తెలిపారు.

ఆరు నెలలుగా రోడ్డుపైనే ఎలక్ట్రిక్ ట్రై సైకిల్

అమీర్‌పేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులంటే బీజేపీ నాయకులకు చిన్నచూపు అంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ ఏడీఐపీ పథకంలో భాగంగా దివ్యాంగ్‌జన్(దివ్యాంగుల కోసం) ఎలక్ట్రిక్ ట్రై సైకిల్‌ను మంజూరు చేసింది. దీనిని ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు ముందు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అమీర్‌పేట డివిజన్ బల్కంపేట బస్తీలో పంపిణీ చేయాల్సి ఉండగా పట్టించుకోలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ రోడ్డుపైనే ఉంటుంది. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ శిథిలావస్థకు చేరుకుంది. ఇప్పటికైనా కిషన్‌రెడ్డి, అధికారులు చొరవ తీసుకుని లబ్ధిదారుడికి ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.



బల్కంపేట బస్తీలో రోడ్డుపై ఎలక్ట్రిక్ ట్రై సైకిల్



మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న నిమ్స్ వైద్యులు

వైద్యుల రక్షణకు చర్యలు తీసుకోవాలి

సనత్‌నగర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పనిచేస్తున్న వైద్యుల రక్షణ కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహను నిమ్స్ వైద్యులు కోరారు. శుక్రవారం ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం వైద్యం, పోలీస్ విభాగాలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటాయని, వైద్యుల రక్షణ కోసం ప్రభుత్వం తగిన విధివిధానాలను రూపొందించాలని వైద్యులు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన మంత్రి త్వరలోనే కార్యాచరణను ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు వైద్యులు తెలిపారు.



వాటర్ ఏటీఎంను ప్రారంభిస్తున్న నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తదితరులు

నిమ్స్‌లో వాటర్ ఏటీఎం ప్రారంభం

సనత్‌నగర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రి ఆవరణలో రోగులు, సహాయకులకు తాగునీరు అందించేందుకు రెండో వాటర్ ఏటీఎంను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప శుక్రవారం ప్రారంభించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందించిన వాటర్ ఏటీఎంను సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా, నిమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జీరో వేస్టేజ్ టెక్నాలజీతో నీటిని శుద్ధి చేసి అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా బీరప్ప పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చరణ్, డాక్టర్ సల్మాన్, పీఆర్‌ఓ సత్యగౌడ్, సేవ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా ప్రతినిధి శంకర్ లాల్ బత్రా, మల్లికార్జున్, శ్రీకాంత్, జితేందర్, భాస్కర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు



సుదర్శన హోమంలో కార్పొరేటర్ విజయారెడ్డి, అర్చకులు

బండ నారసింహస్వామి 278వ వార్షికోత్సవం

ఖైరతాబాద్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లో స్వయంభువుగా వెలసిన శ్రీ బండ నారసింహస్వామి 278వ వార్షిక మహోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ చేసి సుదర్శన హోమం నిర్వహించారు. ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, భక్తులు హోమంలో పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావును కలిసిన గౌతంనగర్ సంక్షేమ సంఘం సభ్యులు

మాజీ ఎమ్మెల్సీని కలిసిన గౌతంనగర్ సంక్షేమ సంఘం సభ్యులు

మౌలాలి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): గౌతంనగర్ సంక్షేమ సంఘం అభివృద్ధికి మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని కాలనీ అధ్యక్షుడు కిరణ్ పట్నాయక్ తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావును సంక్షేమ సంఘం సభ్యులు కలిసి సంక్షేమ భవనంలో లిఫ్ట్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం కోరారు. దీనిపై వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్సీ యాభై వేల రూపాయలను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు అందజేసినట్లు కాలనీవాసులు తెలిపారు. సహకారాన్ని అందించిన మాజీ ఎమ్మెల్సీకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి కందిబండ నర్సింహ్మారావు, సహాయ కార్యదర్శి ప్రభాకర్, సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం సభ్యుడు అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కబ్జా చేసిన స్థలానికి నిర్మిస్తున్న ప్రహరీ

అల్వాల్‌లో స్థలం కబ్జాకు యత్నం

అల్వాల్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): అల్వాల్‌లో నవ కళాకేంద్రానికి సమీపంలో మహిళా భవన్‌ను అనుకొని ఉన్న ఓ ఖాళీ స్థలాన్ని కొందరు కబ్జాచేయడానికి ప్రయత్నిస్తున్నారు. దీంతో శుక్రవారం అల్వాల్ జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఎదుట స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి మట్లాడుతూ.. గతంలో ఇక్కడ పబ్లిక్ వాష్‌రూమ్స్ ఉండేవని, వాటిని తొలగించి మహిళా భవన్‌కు ఈ స్థలాన్ని కేటాయించారని, కొంత స్థలంలో మహిళాభవన్ నిర్మాణం జరిగిందని, మిగతా ఖాళీ స్థలానికి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి స్థలం చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రూ.కోట్ల విలువైన ఈ స్థలం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, వెంటనే అధికారులు జోక్యం చేసుకొని ఈ స్థలాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.